క్లుప్తంగా

8న గిరి ప్రదక్షిణ



వినుకొండ(నూజెండ్ల): ఈ నెల 8న మహా శివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో రామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు వీహెచ్‌పీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు భాగవతుల రవికుమార్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆదివారం గిరి ప్రదక్షిణ కరపత్రాలను ఆవిష్కరించారు. లోక కల్యాణార్థం 7వ సారి ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలి పారు. ఉదయం 9 గంటలకు కొండమెట్ల వద్ద వరసిద్ధి వినాయక దేవస్థానం నుంచి ప్రదక్షిణ ప్రారంభమవుతుందన్నారు. నాయకులు నాగ పవన్ కుమార్, సుబ్బారావు, భద్రయ్య, గంటా రావు, బాలరావు, సాంబశివరావు, రంగనా యకులు, సుబ్బారావు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం



వినుకొండ(నూజెండ్ల): విఠంరాజుపల్లిలోని శాంతి ఆశ్రమం ట్రస్ట్ కార్యాలయంలో సత్తెన పల్లి మండలం ధూళిపాళ్లకు చెందిన ఎంబీబీ ఎస్ విద్యార్థిని పూజితకు రూ.7 వేలు ఆర్థిక సాయాన్ని హిమాలయ గురూజీ ఆదివారం అందజేశారు. ఇప్పటికే విద్యార్థినికి రూ.42వేలు ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

యడ్లపాడు: వంకాయలపాడు పంచాయ తీలోని ఎస్టీ కాలనీకి చెందిన తోకల సాం బయ్య మృతి చెందడంతో.. వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు రూ.10వేలు ఆర్థిక సాయం ప్రకటించారు. ఆదివారం నగదును బాధిత కుటుంబానికి పార్టీ నాయకులు మల్లెల కోటేశ్వరరావు, సర్పంచ్ వి.నరసింహరాజు, ఖాదర్ బాష, గుత్తి సింగయ్య, కటకం శెట్టి శ్రీనివాసరావు, చంటి అందజేశారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



నరసరావుపేట ఈస్ట్: అర్వపల్లి పొందు రంగా రావు రామలక్ష్మమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీసుబ్బరాయ అండ్ నారాయణ కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ సం స్థ, శంకర కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది నర సరావుపేట, పరిసర గ్రామాల నుంచి వచ్చిన 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం 160 మందికి కంటి శస్త్ర చికిత్స అవ సరమని గుర్తించి, మొదటి విడతగా 40మం దిని శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారికి దశల వారీగా శస్త్ర చికిత్సలు చేయించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎ.నరసింహారావు, పద్మా వతి, అధ్యక్షుడు కె.సుబ్బారావు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

శావల్యాపురం: మండలం కేంద్రం కృష్ణాపు రంలో ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవ ద్గీతపై ఆదివారం ప్రచారం నిర్వహించారు. శివరాత్రి జాగరణ అంటే మాయపట్ల జాగృ తి కలిగి జ్ఞానం పొంది.. ఇతరులకు కూడా దైవ జ్ఞానం తెలియజేయడమేనని వారు అన్నారు. నివసించే ఇల్లు మానవ శరీరంతో పోలిస్తే.. ఇంటి లోపాల దీపాల వెలిగించ టం అనేది జ్ఞానాగ్నికి గుర్తు గుర్తు అని వేదిక సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞానవేదిక చిలుకలూరిపేట కమిటీ అధ్యక్షుడు, సభ్యులు యద్దనపూడి వీరాంజినే యులు, గంగయ్య, కోటేశ్వరరమ్మ, సామ్రా జ్యమ్మ, పోట్లూరి పుల్లయ్య, స్వర్ణ, నరేంద్ర పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.2.5లక్షల విరాళం



నరసరావుపేట రూరల్: ఇస్సప్పాలెంలో శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం పునర్ని ర్మాణానికి పట్టణానికి చెందిన వ్యాపారవేత్త రుద్రబొట్ల ప్రవీణ్, ప్రశాంతి దంపతులు రూ.2.50లక్షలు విరాళంగా అందజేశారు. ఆది వారం ఆలయ కార్యాలయంలో నగదు చెక్కును ఈవో టి.సుధాకరరెడ్డికి దాతలు అం దించారు. ఆలయ నిర్మాణంలో రాతి స్తంభా నికి అవసరమైన విరాళం మొత్తం సమర్పించి నట్లు దాతలు ప్రవీణ్, ప్రశాంతి దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మం డలి సభ్యులు కాకుమాను వెంకటబదరీ నారా యణ, బూసా సుబ్రహ్మణ్యేశ్వరరావు, కాళికా మాత అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ మునగా వెంకట వేణుమాధవరావు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు..



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న సమన్వయకర్త రాజేష్‌నాయుడు



వినుకొండలో చంటిబిడ్డలతో వచ్చిన తల్లులు

చిలకలూరిపేట: పిల్లల ఆరోగ్యం విషయంలో ముం దుచూపు అవసరమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నా యుడు అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని తహసీల్దారు కార్యాలయంలో చిన్నారులకు ఆయన పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రెండే రెండు చుక్కలు చిన్నారులను పోలియో బారిన పడకుండా కాపాడతాయని, వారు నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధతో పిల్ల లకు సకాలంలో పోలియో చుక్కలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొలి శెట్టి శ్రీనివాసరావు, స్థానిక కౌన్సిలర్ అన్నపరెడ్డి శ్రీలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు ఏపీఎం సుభా ని, బేరింగ్ మౌలాలి, గొంటు శ్రీనివాసరెడ్డి, గుంజి వీరాంజనేయులు, ఎ ఈశ్వర్ పాల్గొన్నారు.

పల్స్‌పోలియో 95 శాతం..

నాదెండ్ల: గణపవరం, నాదెండ్ల పీహెచ్‌సీల పరిధిలో ఆదివారం పల్స్ పోలియో విజయవంత మైంది. నాదెండ్ల పీహెచ్‌సీ పరిధిలో ఎంపీపీ తలతోటి రాణి, జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ సాయిశ్వేత చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. 18 బూత్‌లు, ఒక మొబైల్ సెంటర్ ద్వారా ఐదేళ్లలోపు చిన్నారులు 3,402 మందికి గాను 3,179 మందికి పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్ఞానేశ్వ రి, డాక్టర్ కవితా అనసూయ దేవి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. గణపవరం పీహెచ్‌సీ పరిధిలో 11 కేం ద్రాలు, ఒక మొబైల్ వాహనం ద్వారా 2,775 మం ది చిన్నారులకు గాను 2,691 మందికి పోలియో చుక్కలు వేశారు. సోమవారం ఆరోగ్య సిబ్బంది ఇం టికొచ్చి మిగిలిన వారికి పోలియో చుక్కలు వేయను న్నట్లు డాక్టర్ సాయిశ్వేత తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు ప్రసాద్‌నాయక్, నాయకులు మద్దూరి కోటిరెడ్డి పాల్గొన్నారు.

విజయవంతంగా పల్స్‌పోలియో..

వినుకొండ(నూజెండ్ల): వినుకొండ పట్టణంలోని 26 సెంటర్లలో ఆదివారం హెల్త్ అసిస్టెంట్లు 3వేల మం దికి పైగా చిన్నారులకు పోలియో చుక్కలు అందజే శారు. నూజెండ్ల మండలంలో 2 సెక్టార్ల పరిధిలోని 49 సెంటర్లలో 5వేల మందికి పైగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఎంపీపీ మేడం జయరా మిరెడ్డి నూజెండ్లలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. హెల్త్ సూపర్‌వైజర్లు, ఆశ, అంగ న్వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.



బాబాపేట పీహెచ్‌సీలో పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి

95 శాతం పూర్తి

శావల్యాపురం: మండలంలో ఆదివారం 2,904 మంది చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేసి నట్లు ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి మాణ్యం రాధాకృష్ణన్ చెప్పారు. మిగిలిన చిన్నారులకు రెండు రోజుల వరకు ఇంటింటి సర్వే చేసి పోలియో చుక్కలు నూరు శాతం పూర్తి చేస్తామన్నారు. ఆయ నతో పాటు సూపర్‌వైజర్లు ఏడుకొండలు, ఉమాదే వి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పల్స్‌పోలియో 93 శాతం

బొల్లాపల్లి : మండలంలో సుమారు 93 శాతం పల్స్ పోలియో నమోదైంది. వెల్లటూరు పీహెచ్‌సీ పరి ధిలో 22 బూత్‌లలో 3,278 మంది చిన్నారులకు గాను 3,015 మందికి పోలియో చుక్కలు వేశారు. బొల్లాపల్లి పీహెచ్‌సీ పరిధిలో 18 బూత్‌లలో 2,492మందికి గాను 2,404 మందికి, మొబైల్ టీమ్ ద్వారా వలస కుటుంబాల్లోని 101 మంది చిన్నారు లకు పోలియో డ్రాప్స్ వేశారు. కారంపూడి పీహెచ్‌సీ పరిధిలోని సబ్ సెంటర్‌లో 1,260 మందికి గానుకు 1,197 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మూగచింతలపాలెం, వడ్డెంగుంట గ్రామాల్లో జరిగిన పల్స్ పోలియోను జిల్లా లెప్రసి అధికారి కె.మురళీకృష్ణ సందర్శించారు. వైద్యాధికా రులు పి.కృష్ణానాయక్, వి.సాయితేజ, ఎం.సాయి వినూత్న కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

విస్తృతంగా పల్స్‌పోలియో

నరసరావుపేట: పట్టణంలో ఆదివారం నిర్వహిం చిన పల్స్‌పోలియో కార్యక్రమాల్లో డాక్టర్లు, వైఎ స్సార్ సీపీ నాయకులు భాగస్వామ్యులయ్యారు. స్థానిక ఆరో వార్డు అర్బన్ హెల్త్ సెంటర్‌లో డాక్టర్ జి.హర్షవర్ధన్‌రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మాజీ డిప్యూటీ కలెక్టర్ జి.అచ్యుతరావు మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు కార్యక్రమాన్ని వార్డు ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ జిల్లా యూత్ నాయకుడు కాలవ సురేష్ పోలియో చుక్కలు వేయించారు. క్రిస్టియన్ పాలెంలోని స్కూలు ఆవరణలో పిల్లలకు పోలియో చుక్కలను మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా వేశారు. పదో వార్డు సచివాలయంలో ఏర్పాటు చేసిన శిబిరంలో ఆ వార్డు మాజీ కౌన్సిలర్ మాగులూరి రమణారెడ్డి పాల్గొని, పోలియో చుక్కలు పిల్లలకు వేశారు.

95శాతం పూర్తి..

రొంపిచర్ల: మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో 4,421 మంది పిల్ల లకు పోలియో చుక్కలు వేసి 96 శాతం మేర లక్ష్యం సాధించామని వైద్యాధికారులు తెలిపారు. వి.రెడ్డి పాలెం ఆరోగ్య కేంద్రం పరిధిలో 1,813 మంది పిల్లలకు గాను 13 పోలియో బూత్‌ల ద్వారా 1,766 మంది పిల్లలకు, రొంపిచర్ల ఆరోగ్య కేంద్రం పరి ధిలో 2,785 మంది పిల్లలకు గాను, 21 బూత్‌లు ఏర్పాటు చేసి 2,655 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు చెప్పారు. పల్నాడు జిల్లా ఆర్‌బీఎ స్‌కే కో-ఆర్డినేటర్ రాజేశ్వరి పర్యవేక్షించారు. వైద్యా ధికారులు డాక్టర్ ఎస్. రేవతీబాయి, డాక్టర్ ముర ళీధర్, ఎస్‌ఎస్ సురేష్ కుమార్, ఏఎన్‌ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



వేల్పూరులో పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న వైద్యులు



విప్పర్ల సచివాలయంలో పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ మురళీధర్



పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ ఝాన్సీ

యడ్లపాడులో 97 శాతం పూర్తి

యడ్లపాడు: ఎంపీపీ పిడతల ఝాన్సీ ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.ప్రభాకరరావు మాట్లా డుతూ మండలంలో పల్స్‌పోలియో కార్యక్రమం 97శాతం పూర్తి చేసినట్లు చెప్పారు. మండలంలోని 29 కేంద్రాలు, రెండు ట్రాన్సిట్ కేంద్రాలు, ఒక మొబైల్ బూత్‌ను ఏర్పాటు చేసి 132 మంది వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఐసీడీఎస్ సేవల్ని వినియోగించి నట్లు వారు తెలిపారు. మండలంలో 4,501 మంది చిన్నారులకు గాను 4,352 మందికి పోలియో చుక్కలు వేసినట్లు వెల్లడించారు.

ఆర్వోఎఫ్ఆర్ పట్టాల పంపిణీ



పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

రొంపిచర్ల: గిరిజనులకు అటవీ భూములపై హక్కు కల్పించి, వారికి రైతు వారీ పట్టాలు అందజేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రె డ్డిదేనని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని చాకలికుంట తండాలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన రైతు వారీ భూమి పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. గ్రామంలో అటవీ భూములు సాగుచేసు కుంటున్న 30 మంది లబ్ధిదారులకు 70 ఎకరాలకు ఆర్వోఎఫ్ ఎఫ్ఆర్ పట్టాలను అందజేశారు. మరో 40 మందికి ఓటీఎస్ పథకం కింద జగనన్న సం పూర్ణ గృహ హక్కు పట్టాలు అందించారు. 389 మంది లబ్ధిదారులకు స్వమిత్రా పట్టాలు అందిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలికుంట తండాలో రూ.3.47 కోట్ల సంక్షేమ పథకాలను అందించినట్లు తెలిపారు. గ్రామంలో 297 మంది లబ్ధిదారులకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులు, నాలుగు విడతలుగా వైఎస్సార్ ఆసరా కింద 15 సంఘాలకు రూ.46 లక్షలు పం పిణీ చేశామన్నారు. రూ.16 లక్షలతో నాడు-నేడు కింద పాఠశాల అభివృద్ధి చేసినట్లు తెలిపారు. 99 మందికి వైఎస్సార్ పింఛన్‌లు అందజేస్తున్నా మన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీని గెలిపించుకొని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు కురుగుంట శ్రీనివాసరెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పడాల సాంబశివా రెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు రసూల్, సర్పంచ్ బికారీ నాయక్, నరసింహానాయక్, కోడూరి వెంకటే శ్వరరెడ్డి, జిడ్డు ఎర్రయ్య, బత్తుల రామకృష్ణ, గానుగ పంట ఉత్తమ్‌రెడ్డి, గుండాల వెంకటేష్, సంజీవరెడ్డి, పచ్చవ రవీంద్రబాబు, అటవీశాఖ అధికారి వరలక్ష్మి, కళిరెడ్డి వెంకటకోటిరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, శంకర్‌నా యక్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా 'గీతమ్స్' ఫేర్‌వెల్ డే



వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని గీతమ్స్ విద్యా సంస్థల్లోని విద్యార్థుల ఫేర్‌వెల్ డే వేడుకలు స్థానిక గంగినేని కల్యాణ మండపంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. గీతమ్స్ విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా పేరు ప్రతిష్టలు తీసుకురావడం వినుకొండ ప్రాం తానికి గర్వకారణమన్నారు ఈ సందర్భంగా విద్యా ర్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అల రించాయి. ముందుగా ఇంజినీరింగ్, మెడికల్, జేఈఈ మెయిన్ 2024 ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన పూర్వవిద్యార్థులను, గతేడా దిలో మంచి ఫలితాలు సాధించిన పదో తరగతి విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనా యుడును గీతమ్స్ విద్యా సంస్థల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో కరస్పాం డెంట్ మాలపాటి కోటిరెడ్డి, రవీంద్ర సుభాని, మార్కె ట్‌యార్డు చైర్మన్ చిన్నబ్బాయి, కౌన్సిలర్లు షేక్ షకీలా, ఎంఎస్కే బాష, జెడ్పీ కో-ఆప్షన్ మెంబరు గుండాల స్వెనోమ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నాదెండ్ల: సాతులూరు 33/11కేవీ సబ్ స్టేష న్‌లో మరమ్మతుల దృష్ట్యా సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుం దని డీఈఈ ఆర్ అశోక్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 4 గంటల వరకు సాతులూరు, చందవరం, గొరిజవోలు, నరసరావుపేట రూరల్ మండలం దొండపాడు, పానుగు పాడు, డెయిరీ ఇండస్ట్రీకి విద్యుత్ సరఫరా నిలి పివేయనున్నట్లు పేర్కొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

వినుకొండ(నూజెండ్ల): నూజెండ్ల ఆదర్శ పాఠ శాలలో 2024-25 విద్యా సంవత్సరం 6వ తర గతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు ప్రిన్సిపల్ సి.పద్మజ ఆదివారం ఒక ప్రక టనలో తెలిపారు. మార్చి 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 21న ఉదయం 10గంటలకు ప్రవేశ పరీక్ష ఉంటుం దని పేర్కొన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులకు రూ.150లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.75లు పరీక్ష ఫీజు చెల్లించాలని తెలిపారు.

వైభవంగా సహస్ర చండీ హోమం

నరసరావుపేట రూరల్: కోటప్పకొండ దిగువన హైదరాబాద్‌కు చెందిన కామాఖ్యా మృత శోధన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సహస్ర చండీ హోమం నిర్వహించారు. సంస్థ గురూజీ అమృతానంద నాథ సరస్వతీ ఆశీ స్సులతో శిష్యులు వేణు శ్యామ ఆధ్వర్యంలో ఈ హోమం నిర్వహించారు. ఇందుకు రామ్మూర్తి, ఎస్.వెంకటశ్వర్లు, ఎం.వేముల కృ ష్ణ, చెన్నారెడ్డి సహకరించారు. లోక కల్యా ణార్థం 108 హోమ కుండాలతో 1008 భక్తులు ఈ హోమంలో పాల్గొన్నారు. అనంతరం సహస్ర చండీపారాయణం నిర్వహించి, హోమ ఫలితాన్ని పుడమికి దారబోశారు.

8న కోడె దూడల వేలంపాట

శావల్యాపురం: కారుమంచి గ్రామంలోని సీతా రామ స్వామి దేవాలయానికి చెందిన రెండు కోడె దూడల విక్రయానికి వేలంపాట నిర్వ హించనున్నట్లు ఆలయ కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నెల 8న శుక్రవారం గ్రామంలో వేలం నిర్వహిస్తున్నట్లు పేర్కొ న్నారు. పాటదారులు రూ.100లు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని పేర్కొన్నారు. వివ రాలకు 91335 7006, 97054 45156 నంబ ర్లకు సంప్రదించాలని తెలిపారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు



పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): నడిగడ్డ గ్రామానికి చెం దిన 20 కుటుంబాల వారు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీ కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే బ్రహ్మనా యుడు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిం చారు. టీడీపీలో ఎలాంటి అభివృద్ధి చెందలేదని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని, నియోజకవర్గంలో ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు పాల నకు ఆకర్షితులమై పార్టీలోకి చేరామని వారు తెలి పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వారందరిని వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులుగా చూస్తామన్నారు. రానున్న రోజుల్లో పార్టీలో సముచిత స్థానం కల్పిస్తాని హామీ ఇచ్చారు. పార్టీలో చేరి వారిలో గాలిగురవయ్య, దొంతలూరి శేఖర్, రాజీ, నేలపట్లేసు, మరియ బాబు, పాటిపోగు ఏసు, తానికొండ దావీదు, రాం బాబు, కోటేశ్వరరావు, చార్లెస్, వినుకొండ మూర్తి, భాస్కర్‌రావులతో పాటు మరి కొంతమంది కార్యక ర్తలు పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మం డల కన్వీనర్ దండు చెన్నయ్య, ఎంపీపీ జయశ్రీ వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ విజయలక్ష్మీ రాజా, మాజీ ఎంపీపీ ములకా రామతులసి రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

పారదర్శకతకు ప్రతిరూపం జగనన్న పాలన

వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు



లబ్ధితో కూడిన కరపత్రాలు అందజేస్తున్న సమన్వయకర్త రాజేష్‌నాయుడు

చిలకలూరిపేట: పారదర్శకతకు ప్రతిరూపం జగ నన్న పాలన అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నా యుడు పేర్కొన్నారు. పట్టణంలోని 38 వార్డు పరిధిలో ఉన్న పోలిరెడ్డిపాలెం, మదర్‌థెరిస్సా, జిడ్డు కాలనీల్లో మన జగన్- మన భవిత, మన ఊరు- మన రాజేష్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. రాజేష్‌నాయుడుకు గడప గడ పనా ఆత్మీయ స్వాగతం లభించింది. స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సంక్షేమానికి నిజ మైన అర్థం చెప్పారన్నారు. సంక్షేమం పేదవాళ్ల హక్కు, ప్రభుత్వ బాధ్యత అని నిరూపించారని వెల్లడించారు. గడిచిన ఐదేళ్లలో జగనన్న పాలనలో రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు నిరవధికంగా కొనసాగితే అభివృద్ధి దానంతట అదే ఉరకలు వేస్తుందని పేర్కొన్నారు. పేదల పిల్లల చదువులపై జగనన్నకు ఉన్న పారదర్శకత దేశంలో మరే పాల కుడికి లేదన్నారు. ఒక్క 38 వార్డు పరిధిలో డీబీటీ పథకాల ద్వారా రూ. 10.80 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.6 కోట్లు వెరసి మొత్తం 5,155 మందికి రూ. 16.80 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు, మరో వైపు అభివృద్ధి కార్యక్ర మాలను చేపట్టి రెండింటిని రెండు కళ్లుగా భావిం చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర పురోభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. వార్డు ఇన్‌చార్జి యాదాల సుజాత, మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు టి.అంజిరెడ్డి, తోట నాగపూర్ణచం ద్రరావు, బి.బాలకోటినాయక్, ఎండీ జిలాని, రమే ష, మస్తాన్‌వలి, మిరియాల సురేష్, అంజిబాబునా యక్, దేవరకొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి అండగా రాష్ట్ర ప్రభుత్వం



నగదు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట: పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పూర్తిస్థాయి అండగా ఉంటోందని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ అన్నారు. పట్టణంలోని తన నివాసంలో పలువురికి ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి నగదు చెక్కులను ఆయన పంపిణీ చేశారు. యడ్ల పాడు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన నాగండ్ల వెంకటేశ్వరరావుకు రూ. 1.70లక్షలు, చిల కలూరిపేట మండలం యడవల్లి గ్రామానికి చెం దిన గౌతమ్ రామ్ సాయికు రూ.70వేలు, గోవింద పురం గ్రామానికి చెందిన నీరుకొండ నాగరాజకు మారికి రూ.80 వేలు, మొత్తం రూ.3.20 లక్షల చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వేజర్ల కోటేశ్వరరావు, తోట పుల్లారావు, ఆలా మస్తాన్, గాయాల కొండలు పాల్గొన్నారు.


ఎన్నికల్లో మాలలకు అత్యధిక సీట్లు కేటాయించాలి



నినాదాలు చేస్తున్న సభ్యులు

నరసరావుపేట: సార్వత్రిక ఎన్నికల్లో మాలలు, దళితులకు అధిక సీట్లు కేటాయించిన రాజకీయ పార్టీలకే మద్దతు పలకాలని పీవీ రావు మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు తుళ్లూరి శివయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని విజయ రెసిడెన్సీ హాలులో నిర్వహించిన విలేకర్ల సమావే శంలో ఆయన మాట్లాడారు. మాలలు సమా జంలో ఎదుర్కొంటున్న సమస్యలు, రాజకీయ నిరాదరణను చర్చించారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయం ఆసన్న మైందన్నారు. మాల జాతి మెల్కొనాల్సిన అవ సరం ఎంతైనా ఉందన్నారు. త్వరలో ఢిల్లీలో పర్యటించి, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి గళం విప్పడం జరుగు తుందన్నారు. జిల్లా నియోజకవర్గ కమిటీలు నియామకంలో భాగంగా జిల్లా అధ్యక్షుడిగా ముచ్చు అరుణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా జంగాల రాజ్‌కుమార్, నరసరావుపేట పట్టణ అధ్యక్షుడిగా బోరుగడ్డ దిలీప్‌కుమార్, మండల అధ్యక్షుడిగా జిట్టబాబు, రొంపిచర్ల మండలాధ్య క్షుడిగా నక్క నాగార్జున, నాదెండ్ల మండలాధ్యక్షు డిగా పోపూరి రవిని నియమించారు.

రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



నరసరావుపేట ఈస్ట్: పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠ శాలల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాలని జిల్లా ఉప విద్యాశాఖాధికారి కె.వేణుగోపాలరావు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో చేపట్టిన రెండు రోజుల ర్యాంక్ ఎటైన్‌మెంట్ ప్రోగ్రాం ఆదివారం ముగిసింది. ప్రభుత్వ, జెడ్పీ, మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి ప్రీ-ఫైనల్ పరీక్షలో ప్రతి పాఠశాల నుంచి తొలి నాలుగు స్థానాలు సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి, పది పబ్లిక్ పరీక్షలో రాష్ట్రస్థా యిలో ఉత్తమ మార్కులు సాధించే దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నారు. జిల్లాలోని నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ, మాచర్ల నియోజకవర్గ కేంద్రాల్లో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమంలో సబ్జెక్ట్ నిపుణులతో విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా శిక్షణ అందిం చారు. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్లు బి.ఎం.సుభానీ, టి.నగేష్, వెన్యూ కో-ఆర్డినే టర్ ఆర్.గోవిందరాజు, సబ్జెక్ట్ నిపుణులు పాల్గొన్నారు.